**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **విజయవాడ,**

**తేది : 1 ఆగష్టు, 2021.**

# కామ్రేడ్ ఎల్‌బిజి శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

రాష్ట్ర కమ్యూనిస్టు అగ్రనేతల్లో ఒకరు, సిపిఐ(యం) మాజీ పోలిట్‌బ్యూరో సభ్యులు కామ్రేడ్ లావుబాలగంగాధరరావు 2021 ఆగష్టు 3న శతజయంతిని పురస్కరించుకొని ఆగష్టు 15 నుండి సెప్టెంబర్ 15 వరకు శతజయంతి ఉత్సవాలను నిర్వహించాలని భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని అన్ని శాఖలను కోరుతోంది.

ఎల్‌బిజిగా సుపరిచితులైన కామ్రేడ్ లావుబాలగంగాధరరావు 1921 ఆగష్టు 3న గుంటూరు జిల్లాలో జన్మించారు. జాతీయోద్యమ కాలం నుండి కామ్రేడ్ ఎల్‌బిజి కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ఆకర్శితులయ్యారు. గుంటూరు జిల్లాలోనూ, రాష్ట్రంలోనూ పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. మహోత్తర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కమ్యూనిస్టు అగ్రనేతల్లో కామ్రేడ్ ఎల్‌బిజి ఒకరు. వ్యవసాయకార్మిక సంఘం అఖిలభారత అధ్యక్షులుగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషిచేశారు. పార్టీ పిలుపు అనుసరించి తన వాటాగా వచ్చిన 4 ఎకరాల పొలం అమ్మి ఆ డబ్బుని పార్టీకి ఇచ్చారు.

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న సమయంలో కామ్రేడ్ ఎల్‌బిజి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం 1985 నుండి 1991 వరకు సిపిఐ(యం) పార్టీ రాష్ట్ర కార్యదర్శిగానూ, 1989 నుండి 1995 వరకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగానూ పనిచేశారు.

ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు అన్ని శాఖలు మహాసభల సందర్భంగా కృషి చేయాలని రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

కామ్రేడ్ ఎల్‌బిజి శతజయంతి కార్యక్రమాల సందర్భంగా ఆగష్టు 15 నుండి సెప్టెంబర్ 15 వరకు సభలు, సమావేశాలు, మెడికల్ క్యాంపులు, శ్రమదానాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.

శతజయంతి ఉత్సవాలు ప్రారంభ సూచికంగా ఆగష్టు 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆన్‌లైన్ సభ జరుగుతుంది. ఈ సభలో పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ముఖ్యవక్తగా ప్రసంగిస్తారు.

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి